# పుస్తక సమీక్ష

పుస్తకాలను మించిన ఉత్తమ స్నేహితులు లేరు

## వినూత్నమైన అనుభూతి




ఒక గొప్ప నవల చదవి తీరాల్సిందే. ఒక కాలాన్ని చెప్పే నవలతో గతంలోకి ప్రయాణించి రావొచ్చు. కథ, నవల, కవిత్వంలో వస్తు వైవిధ్యం, శిల్ప సౌందర్యం గురించి అనేక చర్చలు జరుగుతుంటాయి. అవన్నీ కవుల సమూహానికే పరిమితమైపోతున్నాయి. ఒక నవలలోని చారిత్రక, సామాజిక పరిస్థితులతోపాటు పాత్రల వ్యక్తిత్వం గురించి పాఠకులు చదువుకునేలా సాహితీ చర్చను కూడా పాఠకుల ముందుకు తీసుకురావడం అభినందించాలి. ఇటీవల పాఠకుల చేతికి వస్తున్న సాహిత్యంలో ముందుమాట, ఆత్మీయ పలుకులు, ఆప్తవాక్యం, చివరి మాట అచ్చేస్తున్నారు. వీటికి భిన్నంగా ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన 'రంధి' నవల గురించి వ్యాసాల పోటీ నిర్వహించి, వాటిలోంచి అత్యుత్తమమైన సాహితీ విమర్శలను ఒక సంకలనంగా ప్రచురించారు. 'కొలకలూరి ఇనాక్ సాహిత్యం – వస్తు, రూప విశ్లేషణ' అంశంతో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసిన అల్లూరి రవీంద్రబాబు దీనికి సంపాదకులు. ఉత్తమ వ్యాసాలకు బహుమతులు ఇచ్చి, ప్రశంసకు పాత్రమైన వ్యాసాలను కూడా జోడించి 'రంధి నవల – అవలోకన' ప్రచురించారు. మాదిగ సామాజిక వర్గంపై జరుగుతున్న అణచివేత కథాంశంగా దళితోద్యమం, ద్రావిడ చైతన్యంతో ఇనాక్ రూపుదిద్దిన రంధి నవలను పలువురు సాహితీ విమర్శకులు భిన్నమైన దృక్కోణాల్లో విశ్లేషించారు. రంధి నవల చదివిన వాళ్లు ఈ పుస్తకాన్ని చదవడం సువ్వి, రాముడు, చందిరి, నాంచారయ్య మిగతా పాత్రలను మరింతగా అర్థం చేసుకుంటారు. నచ్చిన నవలను అరల్లో దాచుకుని మళ్లీ మళ్లీ చదివినప్పుడు కలిగే కొత్త అనుభవం కంటే ఒక నవలను విశ్లేషించే పుస్తకం చదివినప్పుడు కలిగే అనుభూతి సరికొత్తదే కాదు ఉన్నతమైనది కూడా. ఈ వినూత్న రచన చదివి మీరూ అనుభూతి చెందండి!

**రంధి నవల - ఒక అవలోకన**

**రచన:** డాక్టర్ అల్లూరి రవీంద్రబాబు
**పేజీలు:** 208, **ధర:** రూ. 105
**ప్రచురణ:** వెన్నెల ప్రచురణలు
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు

### బుక్ షెల్ఫ్


**నుమాయిష్**

**రచన:** డా.వాణీ దేవులపల్లి
**పేజీలు:** 160;
**ధర:** రూ. 200
**ప్రచురణ:** సన్నీ ప్రచురణలు
**ప్రతులకు:**
**ఫోన్:** 98669 62414




**వీడని బంధాలు**

**రచన:** గడ్డం మురళీకృష్ణ
**పేజీలు:** 140;
**ధర:** రూ. 200
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:**
98487 87284



## ఘనం.. పీవీ వనం

### కలబంద



తెలుగు లోగిళ్లలో కలబంద అతి సాధారణంగా కనిపిస్తుంది. కలబంద అన్ని రకాల నేలల్లో, చిన్న కుండీల్లోనూ పెరుగుతుంది. ఇది ఎడారి మొక్క. ఎక్కువ సూర్యరశ్మిలో పెరుగుతుంది. ఎప్పుడన్నా.. నీళ్లు పోస్తే సరిపోతుంది. అతి శీతలం తట్టుకోలేదు. దీనిని ఇంట్లో సులభంగా పెంచుకోవచ్చు. గాలిలో తేమను గ్రహించి జీవించగలదు. వేసవిలో పూలు పూస్తాయి. ఇంటికి దిష్టి తగలకుండా కలబందను కుండీల్లో పెంచుకుంటారు.

కలబంద ఆకులతో నిండి కాండం కనిపించకుండా ఉంటుంది. ఆకులు దళసరిగా ఉన్న కత్తిని పోలి ఉంటాయి. ఈ ఆకులో ఉండే గుజ్జు అనేక ఔషధ గుణాలు కలిగి ఉంటుంది. కలబంద గుజ్జు కాలిన గాయాలపై పై పూతగా రాస్తే ఉపశమనం కలిగిస్తుంది. పిప్పిళ్లకు, దంత క్షయానికి కారణమైన బ్యాక్టీరియాను కలబంద జెల్ నివారిస్తుంది. కలబంద గుజ్జులో చెక్కర కలిపి సేవిస్తే శరీరానికి చలువ చేస్తుందని ఆయుర్వేదం చెబుతున్నది. కలబంద గుజ్జు ఉడికించి వాపులు, గడ్డలపై పెడితే తగ్గుతాయి. సెగ రోగం, గనేరియా వ్యాధులూ తగ్గుతాయి. మలబద్ధకం, కాలేయ, చర్మ వ్యాధుల నివారణలోనూ వాడతారు.

ఈజిప్టు రాణి క్లియోపాత్రా కాలంలోనే ఈ కలబంద గుజ్జు వాడినట్లుగా చరిత్ర చెబుతున్నది. కలబంద గుజ్జును సౌందర్య సాధన కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కలబంద గుజ్జుకు పసుపు జోడించి ముఖానికి రాసి, పది నిమిషాల్లో ముఖం కడిగితే ముఖం కొత్త కాంతులీనుతుందంటారు. చర్మ సౌందర్యం కోసం ఆకులో గుజ్జును ముల్తానీమట్టితో కలిపి పూస్తే మృతకణాలను మాయం చేస్తుంది. ఎండకు నల్లబడిన చర్మాన్ని తిరిగి నిగనిగలాడేలా చేస్తుంది. అలొవెరా జెల్ అంటే కలబంద గుజ్జే. దీనితో ఫేస్ ప్యాక్‌లూ, స్కిన్ ప్యాక్‌లే కాదండోయ్.. అలొవెరా జ్యూస్‌లూ తయారుచేసి మార్కెట్లో అమ్ముతున్నారు. కలబంద కుదురులో అనేక పిలకలు వేస్తుంది. చిన్నచిన్న పిలకలు పీకి జూన్, జూలై మాసాల్లో రైతులు నాటతారు. ఈ పంటను ఆయుర్వేద మందుల తయారీదార్లకు, సౌందర్య సాధనాల తయారీ సంస్థలకు సరఫరా చేసి అధిక లాభాలు ఆర్జిస్తున్నారు.

**ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

**అది ఎవరు?**

(...13వ పేజీ తరువాయి)

### సమాధానం:

తాను పంపిన రూ.50,000 నోట్ల కట్టలో ఏ నంబర్లు ఉన్నాయో అవే నంబర్లు ఉన్న మరో కట్టను పక్కపక్కన పెట్టి తనకు టీవీలో కనిపించేలా ఏర్పాటు చేయమన్నాడు సైకో. ఒక్క నిమిషంలో అలా ఏర్పాటుచేయడం ఎవరికీ సాధ్యంకాదు. దీంతో రుద్ర పర్సనల్ క్యాబిన్‌లోకి వెళ్లి రెండు అద్దాలను తీసుకొచ్చాడు. సైకో పంపిన నోట్ల కట్టను టేబుల్ మీద పెట్టి పక్కన ఆ అద్దాన్ని ఉంచాడు. ఆ అద్దంలో ఆ నోట్ల కట్ట ప్రతిబింబం పడింది. దీంతో రెండు నోట్ల కట్టలు నిజంగానే పక్కపక్కన ఉన్నట్టు టీవీల్లో కనిపించింది. అయితే, నోట్ల కట్ట మీద ఉన్న నోటు నంబరు అద్దంలో రివర్స్‌గా కనిపిస్తున్నది. ఇది కనిపెట్టిన రుద్ర.. అప్పటికే తనతో తెచ్చిన మరో అద్దంలో ముందటి అద్దంలోని ప్రతిబింబం కనిపించేలా చేశాడు. దీంతో నంబర్ సరిగ్గా పడింది. అంటే సైకో పంపిన నోట్ల కట్ట లైవ్‌లో పర్ఫెక్ట్‌గా రెండుగా కనిపించింది. కాగా ఒక్క అద్దాన్ని తీసుకొచ్చి రుద్ర పొరపాటుపడతాడేమోనని సైకో భావించాడు. అయితే, అలా కాకుండా రుద్ర రెండు అద్దాలు తీసుకురావడంతో ఆ సైకో 'రుద్ర పొరపాటు' ఏమీ చేయలేదని అన్నాడు. కాగా దుర్గం చెరువు దగ్గర ఏమైందోనని రుద్ర అండ్ టీమ్ వాయువేగంతో కదిలారు.